క్లుప్తంగా

ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా శరత్‌కుమార్



నియామకపత్రం ఇస్తున్న నాయకులు

ఖమ్మంవన్‌టౌన్: కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ నియమితులయ్యారు. సెల్ రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ సూచనలతో ఆయనకు డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం ఉత్తర్వులు అందజేశారు. వీరితో పాటు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు శరత్‌కుమార్‌ను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో పాటు నూతి శ్రీకాంత్, పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పుచ్చకాయల వీరభద్రం తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

సన్మానం



సీనియర్ కార్పెంటర్లను సన్మానిస్తున్న దృశ్యం

ఖమ్మం మామిళ్లగూడెం: నగర కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన మేడే సందర్భంగా ఖమ్మంలోని సీనియర్ కార్పెంటర్లను కదార్ల సనారీ విశ్వేశ్వరాచారి, నందిగామ నారాయణ చారి తదితరులను గురువారం ఖమ్మంలోని సంఘ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు బాణాల వీర బ్రహ్మాచారి మాట్లాడుతూ.. కార్మికుల అవకాశాలు కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి వెళ్తున్న సందర్భంగా 8 గంటల పని దినాలు 12 గంటలకు పెంచే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ప్రధాన కార్యదర్శి సోమ నాగరాజు కుమార్, గౌరవ సలహాదారులు, కార్యవర్గ సభ్యులు, కార్పెంటర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వార్షికోత్సవం



వార్షికోత్సవ వేడుకల్లో వైద్యులు, సిబ్బంది

ఖమ్మంవైద్యవిభాగం: నగరంలోని మయూరి సెంటర్‌లో ఉన్న మాతృశ్రీ సంతాన సాఫల్య కేంద్రం 9వ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ సైదులు కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బండ్ల నిర్మల, ఎంబ్రియాలజిస్ట్ రాజేష్, ఇన్ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ సంధ్య, మేనేజ్‌మెంట్ రాజేష్ ఉన్నారు.

రీ సర్వే చేసి లబ్ధిదారులను గుర్తించాలి

తిరుమలాయపాలెం: మండలంలోని బచ్చోడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు ఉద్యోగాలు, భూములు ఉన్న వారికి ఇళ్లను మంజూరు చేశారని, రీ సర్వే నిర్వహించి నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని స్థానికులు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ... తాటి ఆకుల గుడిసెలలో జీవిస్తున్నామని, వారి కంటూ వ్యవసాయం భూమి ఏమీ లేదని వాపోయారు. ఇందిరమ్మ కమిటీల పేరుతో జరిగిన లబ్ధిదారులను గుర్తించి న్యాయం చేయాలని కోరారు. రాణి, నాగమణి, రేణుక, కుమారి, సుకన్య, ధనమ్మ పాల్గొన్నారు.

'ఆపరేషన్ కగార్'ను నిలిపివేయాలి

ఖమ్మం మామిళ్లగూడెం: ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని ఎల్‌హెచ్‌పీఎస్, నంగారాభేరి, వీరనారీమాతా సావిత్రీబాయి పూలే ఆశయ సాధన సమితి జిల్లా కమిటీలు డిమాండ్ చేశాయి. ఆ కమిటీల ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం జెడ్పీ సెంటర్‌లో నిరసన తెలిపారు. బాణోతు భద్రు నాయక్, భూక్యా ఉపేంద్ర బాయి, నజీమా, త్రివేణి, విజయ, లలితా బాయి, జయమ్మ, ఝాన్సీ, ప్రమీల, సుభద్ర, రజియా, లక్ష్మి, సుధ, మేరీ, శ్రీదేవి, చందన, కవిత, శ్రీలత, రాణి, కోమలి, సుజాత, సంధ్య, సరోజని, భవాని, స్వాతి పాల్గొన్నారు.

పాలాభిషేకం

కామేపల్లి: క్యాబినెట్‌లో జనగణన కులగణనకు దేశ ప్రధాని మోదీ, క్యాబినెట్ మంత్రులు ఆమోదం తెలిపినందుకు గురువారం మండల కేంద్రంలో బీజేపీ మండలాధ్యక్షుడు జర్పుల రామారావు అధ్యక్షతన మోదీ, కేంద్ర మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. భూక్యా శ్రీను, బాగం రంగారావు, పోలూరి చంద్రయ్య, కొమ్మినేని భద్రయ్య ఉన్నారు.

మే డే స్ఫూర్తితో పోరాటం

వాడవాడల ఎగిరిన ఎర్ర జెండాలు



ఖమ్మంవైద్యవిభాగం: వేడుకల్లో పాల్గొన్న పెద్దాస్పత్రి సిబ్బంది



కూసుమంచి: టోల్‌ప్లాజా సిబ్బంది ఆధ్వర్యంలో



ఖమ్మంరూరల్: ఎర్రజెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



తిరుమలాయపాలెం: హుస్నాబాద్‌లో..



ఖమ్మం మామిళ్లగూడెం: ముస్తఫా నగర్‌లో..



ఖమ్మంఅర్బన్: ఇందిరానగర్ జంక్షన్‌లో



రఘునాథపాలెం: రాంక్యాతండాలో..



నేలకొండపల్లిలో..



సీపీఐ జిల్లా కార్యాలయంలో..



ఖమ్మంమయూరిసెంటర్: టీయూసీఐ ఆధ్వర్యంలో



ఖమ్మంవ్యవసాయం: విద్యుత్ కార్యాలయంలో..



కామేపల్లిలో..



పాటివారిగూడెంలో నినాదాలు చేస్తున్న నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: మే డే స్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం రాబోయే కాలంలో ఉద్యమాలు నిర్వహించాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ తిప్పికొట్టాలని, లివింగ్ వేతనాల సాధనకు, కనీస పెన్షన్‌కై పోరాటాలు చేయాలని కార్మిక సంఘాల నేతలు, పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. గురువారం మే డేను ఘనంగా నిర్వహించారు.

టీయూసీఐ ఆధ్వర్యంలో..
తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కేఎంసీ కార్యాలయం వద్ద సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రామయ్య జెండాను ఆవిష్కరించారు. టీయూసీఐ నగర అధ్యక్షుడు ములకలపల్లి లక్ష్మీనారాయణ, నాయకులు కిన్నెర నారాయణ, బాబు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..
బీఆర్ఎస్, బీఆర్‌టీయూ నగర కమిటీల ఆధ్వర్యంలో మేడేను నిర్వహించారు. పత్తి మార్కెట్ ప్రాంగణంలో, శ్రీశ్రీ సర్కిల్ వద్ద బీఆర్‌టీయూ జెండాలను పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆర్‌జేసీ కృష్ణ, కూరాకుల నాగభూషణం, బీరెడ్డి నాగచంద్రా రెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు. నాయకులు యర్రా అప్పారావు, కార్పొరేటర్లు జ్యోతిరెడ్డి, కూరాకుల వలరాజు, పసుమర్తి రాంమోహన్ పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో..
సీఐటీయూ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో నగరంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కూరగాయల మార్కెట్ వద్ద సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ జెండాను ఆవిష్కరించారు. వై.విక్రమ్, వెంకటేశ్వరరావు, విష్ణు, సుదర్శన్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో..
సీపీఐ జిల్లా కార్యాలయంలో పార్టీ సీనియర్ నేత పువ్వాడ నాగేశ్వరరావు పతాకాన్ని ఆవిష్కరించారు. పార్టీ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బిజి క్లెమెంట్, మహ్మద్ సలాం, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పెద్దాస్పత్రిలో..
ఖమ్మంవైద్యవిభాగం: ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల ఆధ్వర్యంలో యూనియన్ అధ్యక్షులు అంబేద్కర్ జెండా ఎగరవేశారు. టీయూసీఐ నాయకులు రామయ్య, జగదీష్, సైదులు శ్యామ్, కళ్యాణ్, రాధా తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంఅర్బన్, రఘునాథపాలెం: నగరంలోని పలు కాలనీల్లో, పారిశ్రామిక ప్రాంతాల్లో, రఘునాథపాలెం మండలంలోని పలు గ్రామాల్లో మేడే సందర్భంగా ఆయా కార్మిక అనుబంధసంఘాల ఆధ్వర్యంలో జెండాలు ఎగుర వేశారు.

కూసుమంచి: పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మండలంలో ఆయా గ్రామాల్లో కార్మిక నాయకులు అరుణ పతాకాలను ఎగురవేశారు. నాయకన్‌గూడెం టోల్‌ప్లాజా వద్ద జరిగిన వేడుకలో జాతీయ రహదారి, టోల్‌ప్లాజా సిబ్బంది ఉన్నారు.

తిరుమలాయపాలెం: మండలంలోని హుస్నాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రజాపంథా మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు. వెంకటరెడ్డి, వెంకన్న, శ్రీనివాసరెడ్డి, వీరారెడ్డి, నరసింహారెడ్డి, లింగారెడ్డి, రఘుబాబు, కృష్ణారెడ్డి, రామాచారి ఉన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, వెంకటేష్, మహేందర్, విజయపాల్‌రెడ్డి, రాజశేఖర్, లింగయ్య, వెంకన్న, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నేలకొండపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి జెండాలను ఎగురవేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ జెండాను ఎగురవేశారు. కాసాని నాగేశ్వరరావు, వున్నం బ్రహ్మయ్య, లీలాప్రసాద్, వెంకటేష్, బాబు, రాజు, ఎల్లయ్య, గోపి ఉన్నారు.

ఖమ్మంరూరల్: మండలంలో సీపీఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ సీపీఐ జాతీయ సమితి సభ్యుడు భాగం. హేమంతరావు ఎర్రజెండాను ఆవిష్కరించి అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, కొనకటి కృష్ణారెడ్డి, చెరుకుపల్లి భాస్కర్, వెంపటి రాము, మోహన్‌రావు, పుచ్చకాయల కమలాకర్, సిద్ధినేని కర్ణకుమార్, నర్సింహారావు, రంగారావు, రామయ్య, మోహన్‌రావు పాల్గొన్నారు. అదేవిధంగా కామంచికల్‌లో సీపీఐ ఆధ్వర్యాన ర్యాలీ నిర్వహించారు. సీతారాములు, ఉపేందర్, నాయకులు మోహన్‌రావు, నరసింహారావు, అశోక్, సురేష్, శారద ఉన్నారు.

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం ముస్తఫానగర్‌లో పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రెసిడెంట్ పెరుమాళ్ల రవితేజ, వైస్ ప్రెసిడెంట్ జాలాది పుల్లారావు, సెక్రెటరీ బత్తుల జయరాం, ట్రెజరీ మీరాజాని ఉన్నారు.

కామేపల్లి: మండలంలో సీపీఐ మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మే డే జెండాను ఎగురవేశారు. నాయకులు పుచ్చకాయల కృష్ణ యాదవ్, చిన్న వెంకటేశ్వర్లు, వెంకటకృష్ణ, కోటయ్య, సతకోటి సత్యనారాయణ, కేసగాని తిరుపతయ్య ఉన్నారు.

నేడు న్యాయవాద సంక్షేమ సొసైటీ ఎన్నికలు

ఖమ్మంలీగల్: న్యాయవాద సంక్షేమ సొసైటీకి శుక్రవారం ఎన్నికలు జరగనున్నాయి. నాలుగు డైరెక్టర్ స్థానాలకు ఆరుగురు బరిలో ఉన్నారు. సొసైటీలో 549 మంది ఓటు హక్కు ఉండగా, అభ్యర్థులు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారంలో నిమగ్నమయ్యారు. బార్ అసోసియేషన్ హాల్‌లో శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్ నిర్వహించి, ఆతర్వాత ఫలితాలను వెల్లడించనున్నారు.

తెలుగు సాహితీ సంబురాలకు ఆహ్వానం

ఖమ్మంరూరల్: మండలంలోని మంగళగూడెం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, కవి, రచయిత పి. ఐలయ్యకు ప్రపంచ తెలుగు సాహితీ సంబురాలకు ఆహ్వానం అందింది. ఈ నెల 10, 11 తేదీల్లో ఏలూరులో జరిగే ప్రపంచ తెలుగు సాహితీ సంబురాలకు కళావేదిక పట్టాభిషేక మహోత్సవానికి ఆహ్వానం అందింది. ప్రపంచ కవితోత్సవం, సాహిత్య సదస్సులలో ఐలయ్య పాల్గొననున్నారు.

విద్యుత్ కార్మికుడికి 'శ్రామిక శక్తి' అవార్డు



అవార్డు అందుకుంటున్న యుగంధర్

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం విద్యుత్ శాఖ ఆర్టిజన్ కార్మికుడు వల్లాల యుగంధర్‌కు రాష్ట్ర ఐఎన్‌టీయూసీ 'శ్రామిక శక్తి' అవార్డును అందించింది. మేడే సందర్భంగా గురువారం హైదరాబాద్ ఇందిరాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పీసీసీ మాజీ అధ్యక్షులు వి హన్మంతరావు చేతుల మీదుగా అవార్డును ప్రధానం చేశారు. టీపీసీ లేబర్ సెల్ చైర్మన్ ఆర్.ప్రకాష్‌గౌడ్, ఖమ్మం జిల్లా ఐఎన్‌టీయూసీ, 327 యూనియన్ ప్రతినిధులు ఉన్నారు.

బెట్టింగ్‌కు పాల్పడుతున్న వారిపై కేసు

రఘునాథపాలెం: మండలంలోని బూడిదంపాడుకు చెందిన కొంతమంది యువకులు బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్లు అందిన సమాచారం మేరకు గురువారం రఘునాథపాలెం స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బెట్టింగ్ పెడుతున్నారన్నా సమాచారం మేరకు సదరు యువకులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి, నిర్వాహకులు ఇద్దరుపై కేసు నమోదు చేసి బైండవర్ చేసినట్టు తెలిపారు.

ఎస్సెస్సీ ఫలితాల్లో ప్రతిభ


బీబీఎం విజయకేతనం



విద్యార్థులతో డైరెక్టర్ కాంతారావు, కరస్పాండెంట్ నాగమణి

ఖమ్మం సహకారనగర్: పదో తరగతి ఫలితాల్లో తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని బీబీఎం పాఠశాల కరస్పాండెంట్ జి.కాంతారావు, కరస్పాండెంట్ జి.నాగమణి తెలిపారు. విద్యార్థులను అభినందించాక వారు మాట్లాడుతూ వై.సంజిత 583మార్కులు, ఎం,సుధీర్ 581, డి.మీనా సాహితి 570, బి.నిహారిక ధన్యశ్రీ 566, పి.భవితేజ 565, జి.ఉపగ్న 564, వై.కుసుమ శ్రీ 563, ఎస్.దుర్గాప్రసాద్ 563, బి.సింధూజ 556, బి.జయవర్ధిని 550మార్కులు సాధించారన్నారు. ప్రతీ ముగ్గురిలో ఇద్దరికి 500కిపైగా మార్కులు వచ్చాయని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్.గోపాలరావుతో పాటు ఉపేందర్, మీరా, సైదారెడ్డి, స్వప్న, భారతి, అనిత తదితరులు పాల్గొన్నారు.

లిటిల్ ఇండియన్స్ సత్తా



విద్యార్థులను అభినందిస్తున్న జ్యోత్స్న శంకర్

ఎస్సెస్సీ ఫలితాల్లో తమ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని లిటిల్ ఇండియన్స్ స్కూల్ యజమాన్యం పి.జ్యోత్స్న శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బి.వర్షిత 573మార్కులు, ఎస్‌కే.ఆయేషా 571, బి.అలేఖ్య 553 మార్కులు సాధించగా మిగతా వారు ఉత్తమ మార్కులు సాధించారని పేర్కొన్నారు. విద్యార్థులను ఆమెతో పాటు హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు.

సత్తా చాటిన ఖమ్మం త్రివేణి

ఎస్సెస్సీ ఫలితాల్లో ఖమ్మం త్రివేణి విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారని త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి తెలిపారు. విద్యార్థి యూ.వీ.ప్రణవి 600 మార్కులకు గాను 587 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలవగా, ఎస్.కే.యాస్మిన్ 586, కె.సరయు 584, పూజిత లక్ష్మి 582, జె.లోహితశ్రీ 581 మార్కులు




విద్యార్థులతో కృష్ణవేణి - త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, తదితరులు

సాధించారని వెల్లడించారు. అలాగే, 570కి పైగా 9 మంది, 560కి పైగా 20 మంది, 550కి పైగా 38 మంది, 500 మార్కులకుపైగా 140 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. ఈమేరకు విద్యార్థులను డైరెక్టర్లు వీరేంద్రచౌదరితో పాటు డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు అభినందించగా, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, సీఆర్‌ఓ కాట్రగడ్డ మురళీకృష్ణతో పాటు స్వప్న, ముస్తఫా, అశోక్, చార్లెస్ సందీప్ పాల్గొన్నారు.


టైనిటాట్స్ విజయభేరి

పదో తరగతి ఫలితాల్లో టైనిటాట్స్ విద్యార్థులు విజయభేరి మోగించారని కరస్పాండెంట్ శెట్టి భాస్కర్ తెలిపారు. కె.మురళీకృష్ణ, జి.విష్ణుప్రియ 548 మార్కులు సాధించగా, ఎం.వీ.సిరిమల్లి 544, పి.టైటస్ 531, బి.మహేష్ 524, ఎస్.కే..సిద్రజరీన్ 522, షణ్ముఖసాయి 519, బి.రేవంత్ 508 మార్కులు సాధించారని.. 9 మంది 500కి పైగా,



విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ భాస్కర్

ఆక్స్‌ఫర్డ్ స్కూల్ ప్రభంజనం



విజయచిహ్నం చూపుతున్న విద్యార్థులు, యాజమాన్యం

పదో తరగతి ఫలితాల్లో ఆక్స్‌ఫర్డ్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించరాని ప్రిన్సిపాల్ జాఫర్ మతిన్ తెలిపారు. సుధసాయి మణికంఠ 584 మార్కులు, చందన విఘ్నేష్ 580, షేక్ రిమ్షా మెహనీష్ 565 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఆయా విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

హాస్టల్ వెల్ఫేర్ ఉద్యోగానికి ఎంపిక



నియామక పత్రం అందుకుంటున్న ఉపేంద్రమ్మ

కూసుమంచి: మండలంలోని కూసుమంచి గ్రామానికి చెందిన కొండా ఉపేంద్రమ్మ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికైంది. ఆమె తండ్రి మైసయ్య మృతి చెందగా, తల్లి భారతమ్మ పోలీస్‌స్టేషన్‌లో స్వీపర్‌గా పనిచేస్తూ కష్టపడి చదివించింది. తల్లిపడే కష్టాలు చూసిన ఉపేంద్రమ్మ ఆమెకు అండగా నిలవాలనే ఉద్యోగం సాధించినట్టు తెలిపింది.

విద్యుత్ ప్రమాదాల నివారణే లక్ష్యం



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న డీఈఈ, తదితరులు

నేలకొండపల్లి: విద్యుత్ సంబంధిత ప్రమాదాల నివారణే లక్ష్యంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని డీఈఈ(టెక్నికల్) వి.చిన్నబాబురావు వెల్లడించారు. విద్యుత్ భద్రతా వారోత్సవాల సందర్భంగా మండలంలోని నాచేపల్లిలో గురువారం ఆయన పోస్టర్లు ఆవిష్కరించాక పంచాయతీ కార్యాలయంలో జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడారు. రైతులు పొలాల వద్ద విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్ల విషయంలో జాగ్రత్తలు పాటించాలని, ఏవైనా అవాంతరాలు ఎదురైతే సొంత మరమ్మతులు చేయకుండా తమ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. సమస్యలను 1912 టోల్ ఫ్రీ నంబర్‌కు కూడా తెలియచేయవచ్చన్నారు. కాగా, జంతువులు, చేపల వేటకు విద్యుత్ వినియోగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యుత్ శాఖ ఉద్యోగులు కె.రామారావు, అబ్దుల్ ఖదీర్, రమేష్, హన్మంతరావు, ఎస్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హాజర్‌పై నజర్..!

విధులకు రాకుండానే వేతనం తీసుకుంటున్న వర్కర్లపై విచారణ

- ఆస్పత్రికి వెళ్లి పరిశీలించి వచ్చిన అధికారి
- పీహెచ్ వర్కర్లపై దృష్టి సారించాలని చర్చ





పారిశుద్ధ్య పనులు చేపడుతున్న కేఎంసీ కార్మికులు (ఫైల్)

ఖమ్మంమయూరిసెంటర్: విధులకు రాకుండానే వర్కర్లకు హాజరు నమోదుపై కేఎంసీ అధికారులు విచారణ చేపట్టినట్లు తెలిసింది. కేఎంసీలో ఔట్ సోర్సింగ్ వర్కర్లతో పాటు రెగ్యులర్ పీహెచ్ వర్కర్లకు శానిటేషన్ విభాగం కింద హాజరు నమోదుచేస్తున్నారు. ఔట్ సోర్సింగ్ వర్కర్లకు సంబంధిత జవాన్లు హాజరు సర్టిఫికేషన్ ఇవ్వాల్సి ఉండగా.. రెగ్యులర్ వర్కర్లకు బయోమెట్రిక్ ద్వారా థంబ్ వేయడం, రిజిస్టర్‌లో సంతకాలు చేయడం వంటివి ఉంటాయి. కొంత మంది వర్కర్లు విధులకు రాకుండానే తమ హాజరు నమోదు చేసుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అటు ఔట్ సోర్సింగ్ కార్మికులతో పాటు రెగ్యులర్ వర్కర్లు ఈ విధంగా వేతనాలు పొందుతున్నారన్న చర్చ కేఎంసీలో జరుగుతుంది. ఇటీవల పీహెచ్ వర్కర్లపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో కేఎంసీ అధికారులు వారి హాజరు నమోదుపై ఆరా తీస్తున్నట్లు తెలిసింది.

జాబితా తీస్తేనే..
కేఎంసీలో ఔట్ సోర్సింగ్ కార్మికులతో పాటు రెగ్యులర్ వర్కర్ల జాబితా తీసి ఎవరు ఎక్కడ పనిచేస్తున్నారో పరిశీలిస్తే వర్కర్లంతా పనులు చేస్తున్నారా.. లేదా.. అనే విషయాలు వెలుగులోకి వస్తాయని కేఎంసీలో చర్చ జరుగుతోంది. కొందరు అధికారులు, జవాన్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు విధులకు హాజరుకాని వారి వద్ద నుండి తాయిలాలు తీసుకుని హాజరు వేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. కార్మికులు ఎవరు ఎక్కడ పని చేస్తున్నారో ఉన్నతాధికారులు తెలుసుకోకపోవడంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారనే విమర్శలున్నాయి. శానిటరీ సూపర్‌వైజర్, ఆపై అధికారులు వచ్చి చాలా కాలం అయినా రెగ్యులర్ వర్కర్లు ఎంత మంది ఉన్నారు..? ఎవరు ఎక్కడ పని చేస్తున్నారు అనేది కూడా తెలుసుకోలేకపోయారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు రెగ్యులర్, ఔట్ సోర్సింగ్ వర్కర్ల జాబితాను తీసి, ఎవరు ఏ జవాన్ కింద పని చేస్తున్నారు.. వారు విధుల్లో ఉన్నారా.. లేదా? అనే వివరాలను అధికారులు తెలుసుకోవాలనే చర్చ కేఎంసీలో జరుగుతోంది.

పీహెచ్ వర్కర్‌పై విచారణ..
కొన్ని నెలలుగా విధులకు హాజరుకాకుండానే వేతనం తీసుకుంటున్న మహిళ వర్కర్‌పై కేఎంసీ అధికారులు విచారణ చేపట్టారు. ఆరోగ్యం బాగా లేదని, ఆస్పత్రిలో వైద్య చికిత్స పొందుతున్నాని వర్కర్, వారి బంధువులు చెప్పగా.. కేఎంసీ అధికారి మహబూబాబాద్‌లోని ఆస్పత్రికి వెళ్లి ఆరా తీసినట్లు తెలిసింది. అక్కడ వైద్యులతో మాట్లాడి ఏప్పటి నుండి చికిత్స తీసుకుంటున్నారు..? ఏమైంది..? అని అడిగినట్లు తెలిసింది. వైద్యులు, వర్కర్ బంధువులు చెప్పిన సమాధానాల్లో పొంతన లేకపోవడంతో సదరు అధికారి వారిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. రెగ్యులర్ వర్కర్ కింద మరో వ్యక్తిని నియమించి పని చేయించడం, హాజరు నమోదు చేయడంపై అధికారులు సీరియస్‌గా తీసుకొన్నారు. ఈ విషయంలో బాధ్యులపై చర్యలు తీసుకునేందుకు ఉపక్రమించినట్లు సమాచారం. దీనిపై అసిస్టెంట్ కమిషనర్‌ను వివరణ కోరగా.. విధులకు హాజరు కాకుండానే కార్మికురాలికి హాజరు వేసిన దానిపై విచారణ చేస్తున్నామని, రెండు రోజుల్లో పూర్తి రిపోర్ట్ తయారు చేసి కమిషనర్‌కు అందజేస్తామని, కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ కార్మికులు ఏ కేటగిరిలో ఎవరు పని చేస్తున్నారు.. ఎవరు ఎక్కడ పని చేస్తున్నారు అనే విషయాలను తెలుసుకుంటున్నామని తెలిపారు.